RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 226 పేజీలు - 08 ఆదివారం 12 జులై 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడం కుదరదు

● మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచాలని ఎన్‌డిఎస్‌ఎ ఆదేశాలు ● గేట్లు మూస్తేనే నీరు ఎత్తి పోయడానికి అవకాశం ● గేట్లు మూస్తే ప్రాజెక్ట్ కొట్టుకు పోతుందని హెచ్చరిక ● ప్రజలను తప్పదోవ పట్టించేలా ఈటెల వ్యాఖ్యలు ● బిఆర్‌ఎస్ నేతల సూచనలతోనే మాట మార్చిన ఈటెల ● జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి అనుమతి తెస్తే అభ్యంతరం లేదు ● ఈటెల, బిఆర్‌ఎస్ నేతలకే నిర్వహణ బాధ్యత అప్పగిస్తా ● మీడియా సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ




## సెమీకండక్టర్ రంగంలో మరో కీలక ముందడుగు

హైదరాబాద్‌లో తొలి సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ హబ్

టీ-వర్క్స్‌లో హబ్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు




తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 11 : సెమీకండక్టర్ రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి సీఎంపీ కెమికల్ మెకానికల్ పాలిషింగ్ ప్యాడ్ టెక్నాలజీ హబ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. టీ-వర్క్స్‌లో ఏర్పాటు చేసిన ఈ హబ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు శనివారం

మిగతా2లో...



## వియత్నాంలో ఘోర ప్రమాదం

పర్యాటక బోటు బోల్తా పడి 19మంది జలసమాధి

పలువురు పరిస్థితి విషమం..ఆస్పత్రిలో చికిత్స

విహార యాత్రకు వెళ్లిన తెలుగువాలో పలువురు మృతి

మృతుల్లో కడప, మచిలీపట్నలంకు చెందిన వారు

రంగంలోకి దిగిన భారత ఎంబసీ..హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు

తొలి అక్షరం/హనోయ్,జూలై 11: వియత్నాంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఫు క్వాక్ ద్వీపం సమీపంలో భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు మిగతా2లో...

## పోక్సో కేసు పెట్టారని ఆరుగురి దారుణ హత్య



తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 11 : రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో శనివారం తెల్లవారుజామున దారుణం జరిగింది. మండల కేంద్రంలోని దైవాలగూడ గ్రామంలో రాజ్‌కుమార్ (28) మిగతా2లో...

## ప్రముఖ సింగర్ జానకి కన్నుమూత



తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 11 : ప్రముఖ సింగర్ ఎస్. జానకి శనివారం కన్నుమూశారు. మైసురులోని తన నివాసంలో ఆమెకు కార్డియక్ అరెస్ట్ జరగడంతో ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె తుదిశ్వాస మిగతా2లో...

## భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

ఈ ప్రయాణం ముమ్ముందు మరింత విజయవంతమవుతుంది

ప్రవాస భారతీయులు కృషి ఇందుకు ప్రధాన కారణం

న్యూజిలాండ్ పర్యటనలో ప్రవాస భారతీయులతో మోడీ




## బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా తెలంగాణ

● హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ కారిడార్ ● దేశంలో 7 బుల్లెట్ ట్రైన్లకు మూడు తెలంగాణకే ● దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ ● ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తి ● వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర అంశంపై అశ్వినీ వైష్ణవ్




తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 11 : తెలంగాణకు రైల్వే బడ్జెట్‌ను కేంద్రం భారీగా పెంచిందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోందని అన్నారు. హైదరాబాద్ హెచ్‌ఐసీసీలో వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర' అనే అంశం నిర్వహించిన సదస్సులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు రానున్నాయని తెలిపారు. యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి ఇచ్చిన రైల్వే బడ్జెట్ రూ.880 కోట్లు మాత్రమే.. మోదీ సర్కార్ కేవలం తెలంగాణకే రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు చేపట్టామని వివరించారు. ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తయ్యిందని అశ్వినీ మిగతా2లో...

## కాలం తెచ్చిన కారుకు కాదు... కాంగ్రెస్ కరువు

- గోదావరిలో నీళ్లు ఉన్నా ఉపయోగించుకోని దరిద్రం
- కావాలనే నీటిని వృధాగా వదులుతున్నారు
- మీడియా సమావేశంలో మరోమారు కెటిఆర్ విమర్శలు



తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 11 : ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 2022 వరదల ఫోటోలు చూపి కన్నెపల్లి మునిగిందని అడ్డమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒకవైపు నీళు లేక రైతులు ఏడుస్తుంటే.. రేవంత్ రెడ్డి ఏమో మా మీద కోపంతో నీళ్లు ఉన్నా కూడా ఇవ్వడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఎక్కడా నీళ్లు లేకపోయినా కన్నెపల్లిలో మాత్రం నీళ్లు ఉన్నాయని.. మేడిగడ్డను ముట్టకుండా కన్నెపల్లి నుండి అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి, మిడ్ మానేరు అన్ని జలాశయాలు నింపొచ్చునని కేటీఆర్ వివరించారు. రిటైర్డ్ ఇంజనీర్ల నివేదిక చూసి అయినా సోయి తెచ్చుకో రేవంత్ రెడ్డి అని కేటీఆర్ హితవు పలికారు. మేడిగడ్డ గేట్లు మూసివేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీళ్లు లిఫ్ట్ చేయవచ్చు అని రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసింది. కన్నెపల్లి వద్ద ప్రస్తుతం 96.79 మీటర్ల నీళ్లు ప్రవహిస్తున్నాయి, కానీ 94 మీటర్లకే పంపులు

మిగతా2లో...



## సిఎం రేవంత్‌తో ఎమిరేట్స్ ప్రతినిధుల భేటీ

విమాన సర్వీసులను పెంచాలని కోరిన సిఎం

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 11 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎమిరైట్స్ వైమానిక సంస్థ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సార్థన్ శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎంతో చర్చించారు. ఎమిరైట్స్ వైమానిక సంస్థ 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సీఎంను మర్యాదపూర్వకంగా ఎమిరైట్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కలిశారు. హైదరాబాద్‌లో ఎమిరైట్స్‌ఎ-38 సర్వీసులను ప్రారంభించేందుకు ఈ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సుముఖత వ్యక్తం చేశారు. ఎమిరైట్స్ విమాన సర్వీసులను మరిన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. తెలంగాణలో మరో రెండు కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు కాబోతున్న నేపథ్యంలో అక్కడ కూడా ఎమిరైట్స్ ఆపరేషన్స్

మిగతా2లో...

## కావాలనే కన్నెపల్లి పంపులు తెరవడం లేదు

- మరోమారు ప్రభుత్వంపై హరీష్ రావు ఆరోపణలు



తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 11 : ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నది కాలం తెచ్చిన కరువు కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కుటిల బుద్ధితో తెచ్చిన కరువు అని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. గోదావరి నదిలో కావలసినన్ని నీళ్లు ఉన్నప్పటికీ, కేసీఆర్‌కు ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న ఈర్ష్యతో కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లను ప్రభుత్వం కావాలనే ఆన్ చేయడం లేదని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం

మిగతా2లో...

# వియత్నాంలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కసారిగా తీవ్రమైన అలలకు బోల్తా పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 19 మంది తెలుగు పర్యాటకులు జలసమాధి అయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన సహాయ బృందాలు రక్షణ చర్యలు చేపట్టారు. స్థానిక అధికారులతో కలిసి నేవీ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఇందులో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమాన ప్రకారం ఉదయం 11: 30 గంటలకు బోటు ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. ఓ మొబైల్ కంపెనీ తరపున డీలర్స్ టూరిస్ట్‌లుగా వెళ్లారు. ఏపీ నుంచి 30, తెలంగాణ నుంచి 45 మంది వెళ్లారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ కూడా లైఫ్ జాకెట్లు వేసుకోలేదని తెలుస్తోంది. ఇక మృతుల వివరాల కోసం అధికారులు హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేశారు. బాధిత కుటుంబాలు కంట్రోల్ రూమ్‌లను సంప్రదించవచ్చని, ఎలాంటి సహాయానికైనా, సందేహాలకైనా తాము అందుబాటులో ఉన్నామని భారత మిషన్ తెలిపింది. మొత్తం బోటులో 75 మంది భారతీయులు ఉండగా.. ఎక్కువగా తెలుగు రాష్ట్రాలకు చెందినవారు, తమిళనాడు వాసులు చనిపోయినట్లుగా తెలుస్తోంది. అయితే వారి పూర్తి వివరాలు, స్వస్థలాలు, కుటుంబ సభ్యుల సమాచారం సేకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. భారత రాయబార కార్యాలయం కూడా వియత్నాం అధికారులతో సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. బోటు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులా, సాంకేతిక లోపమా, లేక మరే ఇతర కారణమా అన్న కోణంలో అధికారులు విచారణ చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక దర్యాప్తు అనంతరం వెల్లడికానున్నాయి. ఈ విషాద ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తెలుగు రాష్ట్రాల్లోని బంధువులు, స్నేహితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం అధికారికంగా ధ్రువీకరించింది. ప్రస్తుతం స్థానిక అధికారులు ఘటనా స్థలంలో ముమ్మరంగా గాలింపు, సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన కచ్చితమైన వివరాలు, బోటులో మొత్తం ఎంతమంది పర్యాటకులు ఉన్నారు.. వారి ప్రస్తుత పరిస్థితి ఏమిటన్నది ఇంకా పూర్తిగా తెలియరాలేదు. ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం సామాజిక మాధ్యమం 'ఎక్స్ లో స్పందిస్తూ.. 'ఓ విషాదకరమైన ఘటనలో, కొన్ని గంటల క్రితం వియత్నాంలోని ఫు క్వాక్ ద్వీపం సమీపంలో పలువురు భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు బోల్తాపడింది. స్థానిక అధికారులు రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నాం' అని పేర్కొంది. ప్రమాదానికి గురైన పర్యాటకుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు, అవసరమైన సహాయం చేయడానికి భారత ప్రభుత్వం వియత్నాంలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటుచేసింది. ప్రమాద సమయంలో బోటులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన సుమారు 18 మంది మరణించినట్లు సమాచారం. కృష్ణా జిల్లా మచిలీపట్నానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కిషోర్ కుటుంబం కూడా ఈ విహారయాత్రలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో కిషోర్ భార్య మరణించగా, అపస్మారక స్థితిలోకి వెళ్లిన కిషోర్‌ను స్థానిక ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. స్థానిక అధికారుల సహాయక చర్యలు పూర్తిగా ముగిసిన అనంతరం ఈ వివరాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కడప జిల్లాకు చెందిన డిస్ట్రిబ్యూటర్ శ్రీధర్, మచిలీపట్నంకు చెందిన జయశ్రీ మరణించారు. కడపకు చెందిన మరో డిస్ట్రిబ్యూటర్ నయీం ఒడ్డున ఉండటంతో ప్రాణాలు దక్కించుకున్నారు. ట్రిప్‌లో భాగంగా వీరు మూడు పడవల్లో సముద్రంలో విహార యాత్రకు వెళ్లారు. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో హాన్ మే రుట్ నుంచి అన్‌థోయ్ పోర్టుకు ఒక స్పీడ్ బోట్ బయల్దేరింది. అందులో 32 మంది భారతీయులు, నలుగురు సిబ్బంది ఉన్నారు. ఈ పడవ తీరానికి 400 మీటర్ల దూరంలో ఉండగా.. సముద్రంలో ఒక్కసారిగా బోల్తా పడింది. దీంతో ప్రయాణికులు నీటిలో మునిగి పోయారు. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన సమీపంలోని ఇతర పర్యాటక బోట్ల నిర్వాహకులు.. అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే, బోటు పూర్తిగా తలకిందులు కావడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. అటు అలల ఉధృతి కూడా తీవ్రంగా ఉండటంతో టూరిస్టులను కాపాడటం కష్టంగా మారింది. వీరిలో కొందరిని రెస్క్యూ సిబ్బంది రక్షించి ఆసుపత్రికి తరలించారు. మరికొందరు గల్లంతవ్వగా వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడం కుదరదు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 11 :** కాళేశ్వరం విషయంలో తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలని బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మాజీమంత్రి హరీశ్‌రావు సూచనల మేరకే ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఎంపీ ఈటల అవాస్తవాలు చెప్పారని ధ్వజమెత్తారు. ఎంపీ ఈటల అంటే తమకు గౌరవమేనని తెలిపారు. ఆ వ్యాఖ్యలతో ఈటల తన గౌరవం పోగొట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకే తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. శనివారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిఆర్‌ఎస్ నేతలు, ఎంపి ఈటెల చేస్తున్న ప్రకటనలు దారుణమని అన్నారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఎన్‌డిఎస్‌ఎ ఇచ్చిన నివేదిక, ఆదేశాల మేరకు తాము నడుచుకుంటున్నామని స్పష్టం చేశారు. కేంద్రంలో పలుకుబడి ఉన్న బిజెపి ఎంపిగా ఈటెల రాజేందర్ జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి, ఎన్‌డిఎస్‌ఎ ఆధ్వర్యంలో కాళేశ్వరం నీటిని ఎత్తి పోస్తే తమకు అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. ఎన్‌డిఎస్‌ను కలసి నీటిని ఎత్తి పోసేందుకు అనుమతి తెస్తే అందుకు ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం ఉండబోదన్నారు. ఎన్‌డిఎస్‌ఎ ఆదేశాల మేరకు మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచామని అన్నారు. మేడిగడ్డ గేట్లు మూస్తేనే కన్నెపల్లి వద్ద పంపులు నడపడానికి వీలుంటుంద న్నారు. అలా కాకుండా పారుతున్న నీటని ఎత్తిపోయడం సాధ్యం కాదన్నారు. ఇకపోతే పట్టిసీమ కోసం నీటిని వదులుతున్నామని చేస్తున్న ఆరోపణలపైనా సిఎం మండిపడ్డారు. పోలవరం పూర్తి చేసుకునే వరకు పట్టిసీమను కట్టుకున్న విషయం ఆనాటి మంత్రి హరీష్ రావుకు తెలియదా అన్నారు. కావాలనే బురదజల్లే ప్రయత్నాలు చేయడంపై మండిపడ్డారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నీటిని ఎత్తి ప ఓయడం కుదరదని సిఎం తేల్చారు. ఒకవేళ గేట్లు మూస్తే భద్రాచలం వరకు ముంపు తప్పదని ఎన్‌డిఎస్‌ఎ తెలిపిందని అన్నారు. కేసీఆర్ హయాంలో 2019 జూన్ 21వ తేదీన కాళేశ్వరం ప్రారంభించాక, కేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ లోపాలు బయటపడ్డాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన 11 నెలల్లోనే లోపాలు బయటపడ్డాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని.. 2020 మే 18వ తేదీన ఈఈ రమణారెడ్డి కేసీఆర్ ప్రభుత్వానికి లేఖ రాశారని ప్రస్తావించారు. లోపాలు సవరించాలని అప్పట్లోనే ఇంజినీర్లు సూచించారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యంతో లోపాలు పెరిగి పెద్దవై బ్యారేజ్ కుప్పకూలిందన్నారు. 2022 జులై 14వ తేదీన వరదలకు కన్నెపల్లి పంప్‌హౌస్ దెబ్బతిందని చెప్పారు. ఇప్పటికీ కన్నెపల్లి పంప్‌హౌస్ వినియోగంలోకి రాలేదని తెలిపారు. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని ప్రస్తావించారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఎన్డీఎస్ఏ కమిటీ ఏర్పాటు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నీటి నిల్వకు అనుకూలం కావని ఎన్డీఎస్ఏ తేల్చిచెప్పిందని అన్నారు. ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం, నిర్వహణ లోపాలపై.. గతంలోనే ఎన్డీఎస్ఏ కమిటీ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. ప్రాథమిక, తుది నివేదికల్లో ఎన్డీఎస్ఏ అదే విషయం చెప్పిందని అన్నారు. లోపాలు సవరిం చాలని నిపుణులు చెప్పినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. మొదట్లోనే స్పందించకపోవడంతో ఈ సమస్య పెద్దది అయిందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీశ్‌రావు తమ ప్రభుత్వంపై పదేపదే అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రముఖ సింగర్ జానకి కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

విడిచారు. అనారోగ్యం, వయోభారం కూడా ఆమె మృతికి కారణంగా తెలుస్తోంది. అన్ని భాషలలో కలిపి జానకి 48 వేలకు పైగా పాటలు పాడారు.
"నైటింగేల్ ఆఫ్ సౌత్ ఇండియా" అని ఆమెను పిలుస్తారు.

# భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

**తొలి అక్షరం/ఆక్లాండ్,జూలై 11:** భారత్-న్యూజిలాండ్ వాకా(బోటు) ఇప్పుడు నూతన ప్రయాణాన్ని ఆరంభిం చేందుకు సిద్ధంగా ఉందని, ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం కానుందని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతమవుతుందనే పూర్తి నమ్మకం తనకుందన్న మోదీ.. అది తనవల్ల కాదని, అందుకు న్యూజిలాండ్‌లోని భారతీయులే కారణమన్నారు. న్యూజిలాండ్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండో రోజు పర్యటన కొనసాగింది. శనివారం ఆక్లాండ్‌లో ఆయన ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు స్నేహం, విశ్వాసం, విలువలు, బలమైన భవిష్యత్తు కోసం పరస్పర నిబద్ధతపై నిర్మితమయ్యా యని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు మోదీ. న్యూజిలాండ్ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగిన 'వాకా'ను గురించి ప్రస్తావిస్తూ.. 'అదో పడవ మాత్రమే కాదని, ఉమ్మడి ప్రయాణానికి చిహ్నం' అని పేర్కొన్నారు. ఆక్లాండ్ నుంచి వెల్లింగ్టన్ వరకు, క్రైస్ట్‌చర్చ్ నుంచి క్వీన్స్‌టౌన్ వరకు విస్తరించి ఉన్న భారతీయ సమాజమే ఈ స్వర్ణయుగ ప్రయాణానికి నిజమైన నావికులని కొనియాడారు. భారతీయుల ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించే అద్భుత దేశం న్యూజిలాండ్ అని అన్నారు. ఎయిర్ న్యూజిలాండ్ సీఈఓగా నిఖిల్ రవిశంకర్, గవర్నర్ జనరల్‌గా ఆనంద్ సత్యానంద్, క్రికెట్‌లో రచిన్ రవీంద్ర, ఇష్ సోధి, అజాజ్ పటేల్ వంటి భారత సంతతి వ్యక్తులు రాణించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. అలాగే ఆ దేశంలోని పలు ప్రాంతాలకు బాంబే హిల్స్, కోరమాండల్, కలకత్తా స్ట్రీట్, ఢిల్లీ క్రెసెంట్, అమృత్‌సర్ స్ట్రీట్ వంటి భారతీయ పేర్లుండటాన్ని ఇరు దేశాల మధ్య ఉన్న అనుబంధానికి సంకేతమని పేర్కొన్నారు. ఈ దేశంతో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తుచేసిన మోదీ.. రాజకీయాల్లోకి రాకముందే న్యూజిలాండ్‌ను సందర్శించే అవకాశం వచ్చిందని చెప్పారు. నాడు ఓ న్యూజిలాండ్ వాసి తనకు మఫ్లర్, టోపీ, గ్లౌజులు కానుకగా ఇచ్చిన విషయాన్ని స్మరించుకున్నారు. ఆ మఫ్లర్‌ను ఇప్పటికీ జాగ్రత్తగా భద్రపరుచుకున్నానని, అందులో న్యూజిలాండ్ దేశీయుల ప్రేమనూ అంతే ఆప్యాయంగా కాపాడుకుంటున్నట్టు చెప్పుకొచ్చారు.

# బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

వైష్ణవ్ తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో 40 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు ఇచ్చామన్నారు. దేశంలో 7 బుల్లెట్ ట్రైన్స్ ప్రకటిస్తే.. అందులో తెలంగాణకు 3 దక్కాయని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కారణంగానే తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్స్ దక్కాయని వెల్లడించారు. ఇవి అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం 1 గంట 10 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి ముంబైకి 2 గంటల 20 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి చెన్నయ్‌కి రెండు గంటల్లో వెళ్లవచ్చని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ దేశంలో పెద్ద మార్పునకు శ్రీకారం చుట్టబోతోంది. కొంతమంది దీని క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రెడిట్ కేవలం నరేంద్ర మోదీకి మాత్రమే దక్కుతుందని అన్నారు. 'వికసిత్ భారత్-2047' లక్ష్య సాధనలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని అశ్విని వైష్ణవ్ అన్నారు.

# కాలం తెచ్చిన కారుకు కాదు...కాంగ్రెస్ కరువు

(మొదటి పేజీ తరువాయి)

ఆన్ చేయవచ్చు. మరో 100 రోజులు కన్నెపల్లి వద్ద ఇదే తరహా ప్రవాహం ఉంటుంది. 100 రోజుల్లో రోజుకి 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల లిఫ్ట్ చేస్తే, గోదావరి బేసిన్లో ఉన్న అన్ని రిజర్వాయర్లు నింపి సస్యశ్యామలం చేసే అవకాశం ఉందని ప్రభుత్వానికి రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. మా మీద కక్షతో రైతుల నోట్లో మట్టి కొట్టకు.. కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేసే కుట్రలో రైతులకు నీళ్లు ఇవ్వకుండా వాళ్లని ఆగం చేయకు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ కోరారు. గోదావరిలో కళ్ల ముందు లక్ష క్యూసెక్కుల నీళ్లు వరదలాగా కిందకి పోతుంటే అక్కడ ఎత్తిపోయడానికి నీళ్లు లేవు అన్నవాడు బుర్రతక్కువ వాడా..? లేదా రైతుల కోసం ఈ పని చేయమన్నోడు బుర్రతక్కువ వాడా..? అని కేటీఆర్ అన్నారు. కన్నెపల్లి వద్ద 93 మీటర్ల నుండే నీళు ఎత్తిపోసే అవకాశం ఉంటే.. రాజకీయ ద్వేషంతో కళ్లు మూసుకున్న రేవంత్ రెడ్డి బుర్రతక్కువ వాడివో కాదో చెప్పాలన్నారు. అలాగే మేడిగడ్డ వద్ద 97 మీటర్ల ఎత్తులో నీళ్లు పోతుంటే కళ్లు ఉండి చూడలేని నువ్వు బుర్రతక్కువ వాడివా.. లేదా వాస్తవాలు చూపించే మేము తెలివి లేనివాళ్లమో చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరం వల్ల మునిగే భద్రాచలాన్ని పట్టుకొని మేడిగడ్డ వల్ల మునిగి పోతుంది అంటున్న నీకు బుర్రలేదు.. అంటూ మండిపడ్డారు. రైతాంగం మొత్తం కన్నెపల్లి నుండి నీళ్లు ఇవ్వమంటే పట్టించుకోని వాడిని బుర్రతక్కువ వాడు అనాలా లుచ్చా అనాలా..? అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. గురువు కోసం నీళ్లు కిందకి వదులుతున్నావా..? అని రైతులు అడిగితే దానికి సమాధానం చెప్పే దమ్ములేని దద్దమ్మఅనాలా,దరిద్రుడు అనాలా, ఏమనాలో చెప్పాలని కేటీఆర్ అడిగారు.

# పోక్సో కేసు పెట్టారని ఆరుగురి దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి)

అనే వ్యక్తి కక్షతో రగిలిపోతూ ఏకంగా ఆరుగురిని అతి కిరాతకంగా హత్య చేశాడు. ఒకేసారి ఆరుగురు వ్యక్తులు నెత్తుటి మడుగులో శవాలుగా మారిన ఈ ఉదంతం స్థానికంగా తీవ్ర సంచలనం రేకెత్తించింది. పోలీసుల కథనం ప్రకారం.. గతంలో ఒక బాలికను వేధించాడనే ఆరోపణలపై బాధితురాలు, ఆమె తల్లి మే 16న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రాజ్‌కుమార్‌పై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఇటీవల బెయిల్‌పై జైలు నుండి బయటకు వచ్చిన రాజ్‌కుమార్.. తనపై కేసు పెట్టారన్న కక్షను పెంచుకున్నాడు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున నిద్రపోతున్న బాధితులపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి ఊచకోత కోశాడు. ఈ దాడిలో ఫిర్యాదు చేసిన బాధిత బాలిక, ఆమె తల్లి, నానమ్మ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అంతటితో ఆగని నిందితుడు.. తన భార్య సరిత, మూడేళ్ల కుమార్తె, రెండేళ్ల కుమారుడిని కూడా అత్యంత అమానుషంగా కడతేర్చాడు. ఆరుగురిని చంపిన అనంతరం రాజ్‌కుమార్ స్వయంగా ఈ విషయాన్ని తన తల్లిదండ్రులకు చెప్పాడు. కొడుకు చేసిన ఘాతుకాన్ని విని నిర్ఘాంతపోయిన తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అయితే, భార్యాపిల్లలను ఎందుకు హత్య చేశాడనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ఘటనా స్థలానికి చేరుకున్న సీపీ తరుణ్ జోషి, డీసీపీ యోగేష్ గౌతమ్ వివరాలు సేకరించారు. బాధిత బాలిక, బాలిక తల్లి, నానమ్మ, నిందితుడి భార్య సరిత, మూడేళ్ల కుమార్తె, రెండేళ్ల కుమారుడు హత్యకు గురైనట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కావాలనే కన్నెపల్లి పంపులు తెరవడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తిమ్మాయ్ పల్లి గ్రామంలో జరిగిన పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో హరీష్ రావు పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట జిల్లా పెద్దమ్మ తల్లి రేవంత్ రెడ్డికి సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుకున్నట్లు వెల్లడించారు. ఎంతటి కరవు వచ్చినా రైతాంగానికి నీరందించేలా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని, మోటార్లు ఆన్ చేస్తే రంగనాయక సాగర్ నిండి, సిద్దిపేట నియోజకవర్గంలోని దాదాపు 70 నుంచి 80 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు. కాళేశ్వరంతో ఒక్క ఎకరం కూడా పండలేదని వెల్లడించిన ముఖ్యమంత్రి తిమ్మాయిపల్లి గ్రామానికి వచ్చి ప్రజలతో మాట్లాడితే అర్థమవుతుందని అన్నారు. తిమ్మాయిపల్లిలో తాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో ఎదురుచూసే పరిస్థితి ఉండేదని, కాళేశ్వరం జలాల రాకతో ఈ ప్రాంతం బంగారు పంటలతో కళకళలాడుతోందని సంతోషం వ్యక్తం చేశారు.ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు నర్మెట ఫ్యాక్టరీ ద్వారా అద్భుతమైన ఆదాయం లభిస్తోందని తెలిపారు.

# జానకమ్మ మరణం 'పాట'కు తీరని లోటు.. ఆమె గాత్రం అజరామరం..!




**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 11 :** సంగీత దర్శకురాలు, అభిమానులంతా 'జానకమ్మ' అని ప్రేమతో పిలుచుకునే, సినీ నేపథ్య గాయని ఎస్.జానకి (శిష్ట శ్రీరామమూర్తి జానకి) మరణం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్ సంతాపం ప్రకటించారు. గాన కోకిలగా ప్రపంచవ్యాప్తంగా సంగీత ప్రియుల హృదయాలను గెలుచుకున్న జానకమ్మ గాత్రం అజరామరమని కేసీఆర్ అన్నారు. చిన్ననాటి నుండే సంగీతం, గానం పట్ల మక్కువతో సినీ నేపథ్యగాయనిగా తన ప్రస్థానాన్ని సాగించిన జానకమ్మ, 60 యేండ్ల సంగీత జీవితంలో దాదాపు 50 వేల పాటలు పాడి, భారత సంగీతవనంలో పాటల కుసుమాలను పూయించిన మహోన్నత గాయని అని కేసీఆర్ కొనియాడారు. సినీ నేపథ్యగాయనిగా, సంగీత దర్శకురాలిగా.. తెలుగు, తమిళ ,కన్నడ, మళయాళీ.. తదితర భారతీయ భాషల్లో పాటలు పాడుతూ సినీ సంగీత జగత్తుకు చేసిన కృషి దేశ సాంస్కృతిక రంగంలో జానకి సువర్ణాధ్యాయాన్ని లిఖించిందని కేసీఆర్ అన్నారు.

# సెమీకండక్టర్ రంగంలో మరో కీలక ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. జపాన్‌కు చెందిన తోహో కోకి సంస్థ సాంకేతిక సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రాన్ని దేశంలోని ప్రముఖ సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పుకొచ్చారు. జపాన్‌తో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ అత్యాధునిక సెమీకండక్టర్ టెక్నాలజీ అభివృద్ధికి ఈ హబ్ వేదికగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. చిప్ తయారీ పక్రియలో అత్యంత కీలకమైన సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ ఇకపై హైదరాబాద్‌లో అందుబాటులోకి రావడంతో దేశీయ సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతం లభించనుంది. ఈ హబ్ ద్వారా విద్యార్థులు, స్టార్టప్‌లు, పరిశోధకులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణతో పాటు పరిశోధన, ఉత్పత్తి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించనున్నారు. ఈ సందర్భంగా వచ్చే 18 నుంచి 24 నెలల్లో దేశీయంగా సీఎంపీ ప్యాడ్ల తయారీని ప్రారంభించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి శీధర్ బాబు తెలిపారు. సెమీకండక్టర్ తయారీకి అవసరమైన కీలక సాంకేతికతలను తెలంగాణలోనే అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. పరిశోధన నుంచి నైపుణ్యాభివృద్ధి, ప్రోటోటైపింగ్, చిప్ తయారీ వరకు సమగ్ర సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌ను నిర్మించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని మంత్రి శీధర్ బాబు వెల్లడించారు.

# సిఎం రేవంత్‌తో ఎమిరేట్స్ ప్రతినిధుల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగించాలని సీఎం సూచించారు. విమాన సర్వీసులకు కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ యూనివర్శిటీలో క్రీడాకారులకు శిక్షణ అందించేందుకు స్పాన్సర్‌షిప్‌నకు ముందుకు రావాలని సీఎం కోరారు. ఈ విషయంపై ఎమిరైట్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సానుకూలంగా స్పందించారు.

# చౌటుప్పల్ చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**- బడుగు మోహన్ చౌటుప్పల్ సహకార సంఘం అధ్యక్షులు**





**తొలి అక్షరం/చౌటుప్పల్ జులై 11:** శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయం మాతృసంస్థ అయిన చౌటుప్పల్ చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇటీవల ఎన్నికైన శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ప్యానల్ అధ్యక్షుడు బడుగు మోహన్ బాబుతో పాటు నూతన కార్యవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా శ్రీ భావనా ఋషి కళానికేతన్ పక్షాన నూతన పాలకవర్గానికి హృదయపూర్వక శుభాకాంక్షలు, శుభాభినందనలు తెలియజేశారు.కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, టిడిపి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ చిక్క నరసింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, గోశిక చక్రపాణి, ధర్మకర్త బడుగు శ్రీరాములు, దేవస్థానం అధ్యక్షుడు బడుగు జయప్రకాశ్, శ్రీ భావనా ఋషి కళానికేతన్ అధ్యక్షుడు బడుగు బాలరాజు, ప్రముఖ చేనేత కళాకారుడు బత్తుల చంద్రయ్య, చేనేత పారిశ్రామికులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బడుగు మోహన్ బాబు మాట్లాడుతూ, తన తండ్రి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. చేనేత పారిశ్రామికులకు ప్రభుత్వ పథకాలు, సంఘం ద్వారా అందే సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా చేరేలా ప్రత్యేక దృష్టి సారించి, సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని సభాముఖంగా వెల్లడించారు.

# సేవే సిద్ధాంతం... రాజకీయమే లక్ష్యమా?

**మునుగోడులో చర్చనీయాంశంగా ఇ ఎల్ వి భాస్కర్**

**రానున్న ఎన్నికల్లో మునుగోడు రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇఎల్వీ భాస్కర్ కారణమవుతారా?"**

**తొలి అక్షరం/చౌటుప్పల్ జులై 11:** మునుగోడు నియోజకవర్గంలో ఇటీవల కాలంలో సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతున్న పేరు ఇఎల్వీ భాస్కర్. విద్య, వైద్యం, ఉపాధి వంటి కీలక రంగాల్లో ఇఎల్వీ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. గ్రామీణ ప్రాంతాల అవసరాలను గుర్తిస్తూ సమాజ సేవకు ప్రాధాన్యం ఇస్తున్న యువ నాయకుడిగా ఆయన గుర్తింపు పొందుతున్నారుఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు విద్యా సహాయం, ఉద్యోగ అవకాశాల కోసం అవగాహన కార్యక్రమాలు, ఉచిత జాబ్ మేళాలు, యువతకు కెరీర్ మార్గదర్శకత్వం, పేదలకు వైద్య సహాయం, ఉచిత వైద్య శిబిరాలు, అత్యవసర సమయంలో ఆర్థిక చేయూత వంటి అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. అవసరమైన చోట ప్రజలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ఫౌండేషన్ ముందుకు సాగుతోంది. రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను విస్తరిస్తున్న ఇఎల్వీ భాస్కర్, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ పరిష్కార మార్గాలపై దృష్టి సారిస్తున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా యువత, రైతులు, విద్యార్థులు, మహిళల సమస్యలపై స్పందిస్తూ సామాజిక బాధ్యతను చాటుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గ రాజకీయాల్లో ఇఎల్వీ భాస్కర్ పేరు ఎక్కువగా వినిపిస్తోంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగుతారా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో కొనసాగుతోంది. అయితే, దీనిపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు.ప్రస్తుతం మాత్రం ప్రజాసేవనే ప్రధాన ధ్యేయంగా పెట్టుకుని, విద్య, వైద్యం, ఉద్యోగం వంటి రంగాల్లో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలనే సంకల్పంతో ఇఎల్వీ భాస్కర్ ఫౌండేషన్ ముందుకు సాగుతోందని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. ప్రజల విశ్వాసమే తమ బలం అని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు చెబుతున్నారు .మునుగోడు నియోజకవర్గంలో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననలు పొందుతున్న ఇఎల్వీ భాస్కర్ భవిష్యత్ రాజకీయ ప్రస్థానం ఎలా ఉండ బోతుందన్నది రానున్న రోజుల్లో స్పష్టత వచ్చే అంశంగా రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.




# కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ విమర్శలు.. ప్రజా సమస్యలపై మౌనం వీడాలంటూ డిమాండ్



**తొలి అక్షరం/చౌటుప్పల్ జులై 11:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఢిల్లి మాధవ రెడ్డి ఆరోపించారు.రైతులకు యూరియా కొరత, విద్యుత్ సమస్యలు, రైతుబంధు నిధుల విడుదలలో జాప్యం, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, బోనస్ హామీ అమలు కాకపోవడం, మహిళలకు హామీ ఇచ్చిన నెలకు రూ.2,500 ఆర్థిక సాయం ఇప్పటికీ అందకపోవడం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేకపోవడం, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి దిగజారడం వంటి సమస్యలు ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వీడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మేరకు ప్రజలు వాస్తవ పరిస్థితులను గుర్తించి రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేసే బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని పైక్ ఢిల్లి మాధవ రెడ్డి పిలుపునిచ్చారు.

# ట్రినిటీ హైస్కూల్‌లో ఘనంగా ఆరంజ్ కలర్ డే వేడుకలు




**తొలి అక్షరం/చౌటుప్పల్: జులై 11:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ట్రినిటీ హై స్కూల్ ఐఐటీ జోన్‌లో ఆరంజ్ కలర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రినిటీ హై స్కూల్ ప్రిన్సిపాల్ కమ్ డైరెక్టర్ ఉజ్జిని మంజుల హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ చిన్నారులకు వివిధ రంగుల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా ఆరంజ్ (కాషాయం) రంగు విశిష్టత, ఆ రంగులో ఉండే పండ్లు, కూరగాయలు ఆరోగ్యానికి కలిగించే ప్రయోజనాలను తెలియజేశారు. ఆరంజ్ రంగులోని పండ్లు, స్వీట్లు ప్రదర్శించి, వాటిని తీసుకోవడం ద్వారా శరీరానికి విటమిన్-సి పుష్కలంగా లభిస్తుందని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ట్రినిటీ హై స్కూల్ చైర్మన్ కేవీబీ కృష్ణారావు, ఐఐటీ జోన్ ఇంచార్జ్ అనుష, కోఆర్డినేటర్ చందన, ఉపాధ్యాయులు శిరీష, హారిక, రత్న, భార్గవి, సింధు, లావణ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆరంజ్ కలర్ డే వేడుకలను విజయవంతం చేశారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను నెల రోజుల పాటు పొడిగించాలి: సిపిఐ డిమాండ్

**- సిపిఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి చౌటుప్పల్**




**తొలి అక్షరం/చౌటుప్పల్,జూలై 11:** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియను మరో నెల రోజుల పాటు పొడిగించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగోని సత్యనారాయణ డిమాండ్ చేశారు.శనివారం జరిగిన సిపిఐ మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఇప్పటికీ అనేక మంది ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందలేదని, ఫారాలు నింపడంపై సరైన అవగాహన లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి ఫారాలు పంపిణీ చేయకుండా, తమ వద్దకే వచ్చి తీసుకోవాలని చెప్పడం వల్ల చాలామంది ఓటర్లు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.గ్రామ స్థాయిలో గ్రామసభలు నిర్వహించి ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, ఏ రాజకీయ ప్రయోజనాల కోసం ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా చూడాలని అన్నారు. ప్రతి అర్హుడి ఓటు జాబితాలో ఉండేలా గడువును మరో నెల రోజుల పాటు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం.డి. ఇమ్రాన్, సిపిఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, ఉడత రామలింగం, కొండూరి వెంకటేష్, దాసరి అంజయ్య, టంగుటూరు రాములు, రోషణగారి అంజయ్య, రొండి నర్సింహ, బద్దుల సుధాకర్, నీళ్ల బిక్షపతి, కాకి పాండు, కుంటి పాపయ్య, దాసరి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ త్యాగాలకు గౌరవం దక్కాలి..

**ఉద్యమకారులకు న్యాయం చేయాలి: జగన్నాథం ప్రవీణ్**

**ఉద్యమకారుల సేవలకు గుర్తింపు కల్పించాలని ప్రభుత్వానికి వినతి**

**అమరజ్యోతి భవన్‌లో గుర్తింపు కమిటీకి వినతిపత్రం సమర్పణ**

**కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక విజ్ఞప్తి**

**తెలంగాణ సాధనలో ఉద్యోగులు, మహిళా సంఘాల పాత్రను గుర్తుచేసిన జగన్నాథం ప్రవీణ్**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూలై 11:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారులకు తగిన గుర్తింపు, గౌరవం, సంక్షేమం కల్పిస్తూ వారి త్యాగాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని తెలంగాణ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వ్యవస్థాపక అధ్యక్షుడు, సైకాలజిస్ట్, తెలుగు రాష్ట్రాల రాజకీయ విశ్లేషకుడు జగన్నాథం ప్రవీణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.సచివాలయం ఎదురుగా ఉన్న తెలంగాణ అమరవీరుల స్మారకం (అమరజ్యోతి) సమావేశ మందిరంలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని కమిటీ చైర్మన్ కె. కేశవరావు, మంత్రి పొన్నం ప్రభాకర్, సభ్యులు ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, అద్దంకి దయాకర్, రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డిలకు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా జగన్నాథం ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ప్రపంచ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్రజా ఉద్యమమని, రాష్ట్ర సాధన కోసం వేలాది మంది ఉద్యమకారులు చేసిన త్యాగాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. వారి సేవలను భావితరాలకు చాటిచెప్పేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి ఉద్యమకారులకు అన్ని విధాలుగా అండగా నిలవాలని సూచించారు.తన తండ్రి, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి జగన్నాథం దామోదర్ ఆశయాలను కొనసాగిస్తూ మలి దశ ఉద్యమంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఉద్యమంలో భాగస్వాములను చేసి సకల జనుల సమ్మె విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. టీసీఓఎస్ సంఘం ఆధ్వర్యంలో మేప్మ, ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్, ఐకేపీ, ఈజీఎంఎం, జీహెచ్ఎంసీ, యూసీడీతో పాటు మహిళా సంఘాలు, ఉపాధి హామీ కూలీలను ఉద్యమంలో భాగస్వాములను చేసినట్లు వివరించారు.రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కూడా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, పే స్కేల్ అమలు, పెండింగ్ సేవా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మేప్మ, ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్, ఐకేపీ, ఈజీఎంఎం, ఎలక్ట్రిసిటీ ఆర్టిసన్లు, రిజిస్ట్రేషన్, ఆర్టీఏ, ఎక్సైజ్ తదితర శాఖల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.తెలంగాణ ఉద్యమకారుల సేవలను గుర్తించి వారికి న్యాయం చేసే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన గుర్తింపు కమిటీ అభినందనీయమని పేర్కొన్న జగన్నాథం ప్రవీణ్, ఉద్యమకారులను గౌరవించే ఈ ప్రక్రియను ప్రారంభించిన కమిటీ సభ్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంక్షేమం, గౌరవం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం మరింత చిత్తశుద్ధితో ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు.

# అమ్మవారి ఆశీస్సులతో దాతల సహకారంతో రేకుల షెడ్డు నిర్మాణం



**తొలి అక్షరం/రామన్నపేట జులై 11:** శ్రీ శ్రీ శ్రీ ఇంద్రపాలముత్యాలమ్మతల్లి భక్తురాలు జియాగూడ వాస్తవ్యులు యెనుముల బుచ్చయ్య స్మారకార్థం యెనుముల సరస్వతి శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద రేకుల షెడ్ నిర్మాణం కోసం సుమారు 3.00.000/-(ముడులక్షల రూపాయలు )లినిర్మాణం కోసం ఆలయం అభివృద్ధి కోసశీలిసర్పంచ్ గర్ధాస్ విక్రమ్ కోరిక మేరకు ముందుకు వచ్చారు నేడు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ప్రారంభించి ఆ ముత్యాలమ్మ తల్లి దీవెనలు వారి కుటుంబ సభ్యులపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించి ఇంద్రపాలనగర గ్రామానికి దాతల సహాయ సహకారాలు మరువలేవని అభినందిచరుఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ సభ్యులు వడ్లకొండ లక్ష్మి మల్లేశం, వరికుప్పల స్వామి, మాజీ ఉపసర్పంచ్ సింగణబోయిన జంగయ్య,మంటి లింగస్వామి,చేనేత సహకార సంఘము అధ్యక్షులు రవ్వ నర్సింహా, పాలసంఘము చైర్మన్ కంబాలపల్లి శ్రీశైలం,రాజన్నగారి మురళి,నక్క వెంకటేష్, గోళ్లేపల్లి యాదయ్య, వడ్లకొండ బిక్షం,మాజీ వార్డ్ సభ్యులు నిమ్మగడ్డ పద్మారావ్,ఈర్లపల్లి రమేష్,సింగణబోయిన మల్లయ్య,గర్ధాస్ శ్రీకాంత్, కాటేపల్లి మహేష్,సింగణబోయిన శంకరయ్య,దగ్గుల వెంకటేష్,గర్ధాస్ సాయి, వెలిమినేటి నరేష్,బొల్ల మచ్చి,భువనగిరి మదు,మట్ట యాదగిరి,నీరుడు కుమార్ పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నెక్కొండ ఏపీఓ జాకబ్



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 11:** వరంగల్ జిల్లా నెక్కొండ రెడ్లవాడ గ్రామంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మంద సారయ్య యొక్క కుమార్తె జయశ్రీ ప్రమోద్ ల వివాహ రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నెక్కొండ మండల ఏపీఓ జాకప్ మరియు టెక్నికల్ అసిస్టెంట్ చాగంటి యాకాంతం, సి ఓ గణేష్ యాకయ్య, మరియు ఫీల్డ్ అసిస్టెంట్ నెహ్రూ, కిషన్ స్వామి రాము, సత్యం ప్రేమ్ మరియు మహబూబ్ నాయక్ తండా కారోబార్ భూక్యా నరేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మంచినీళ్ల బావిని ప్రారంభించి యూత్ బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన

**- చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి**





**తొలి అక్షరం/నెక్కొండ జూలై 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి రూ. 4 లక్షల వ్యయంతో నిర్మించిన మంచినీళ్ల బావిని ప్రారంభించి, రూ. 5 లక్షలతో నిర్మించనున్న యూత్ బిల్డింగ్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ:గ్రామాల అభివృద్ధే నా లక్ష్యం. ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక సదుపాయాన్ని అందించడం నా బాధ్యతగా భావిస్తున్నాను. మంచినీరు ప్రతి కుటుంబానికి హక్కు. గ్రామ యువత అభివృద్ధి చెందాలంటే వారికి సరైన వేదికలు, సౌకర్యాలు ఉండాలి. అందుకే ఈ యూత్ బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నాం. ప్రజలు కోరిన ప్రతి అభివృద్ధి పనిని దశలవారీగా పూర్తి చేస్తాం. నర్సంపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచేలా నిరంతరం కృషి చేస్తాను. ప్రజల ఆశీర్వాదం, సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువస్తాం." అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ గవర్నర్ ప్రశంసలు అందుకున్న సంధ్యారెడ్డి








**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ గవర్నర్ ప్రశంసలు అందుకున్న కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థిని సంధ్యారెడ్డికాకతీయ విశ్వవిద్యాలయం,ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ బయోటెక్నాలజీ విద్యార్థిని,ఎన్ఎస్ఎస్ బయోటెక్నాలజీ యూనిట్ వాలంటీర్ బారెడ్డి సంధ్యారెడ్డి,వికసిత్ భారత్ యువ పార్లమెంట్ (వి బి వై పి) మరియు వికసిత్ వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్ (వి వి వి పి) ప్రతినిధులతో కలిసి హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో తెలంగాణ గౌరవ రాష్ట్ర గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ సంధ్యారెడ్డి సాధించిన విశిష్ట విజయాలను అభినందిస్తూ,యువ పార్లమెంట్‌లో ఆమె ప్రస్తావించిన "నారీ శక్తి వందన్ మహిళా సాధికారత" అంశంపై ప్రత్యేక ప్రశంసలు వ్యక్తం చేశారు. సంధ్యారెడ్డి మాట్లాడుతూ...దేశంలోని వివిధ రాష్ట్రాల యువతతో కలిసి పనిచేసిన అనుభవం తనలో "భిన్నత్వంలో ఏకత్వం" అనే భారతదేశ మహోన్నత విలువపై మరింత విశ్వాసాన్ని పెంపొందించిందని,వికసిత్ భారత్2047 లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గవర్నర్ తో జరిగిన ఈ సమావేశం తనకు మరింత స్ఫూర్తినిచ్చిందని,భవిష్యత్తులో శాస్త్రీయ పరిశోధన,నాయకత్వం,సమాజ సేవ ద్వారా దేశాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ బయోటెక్నాలజీ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రాధికా తిప్పని మాట్లాడుతూ...సంధ్యారెడ్డి సాధించిన ఈ గౌరవం కాకతీయ విశ్వవిద్యాలయానికి గర్వకారణమని పేర్కొన్నారు. బయోటెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ నిరంతర కృషి,సమర్థ మార్గదర్శకత్వం ఫలితంగా లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలుసుకునే అవకాశాన్ని పొందిన రెండవ విద్యార్థిగా సంధ్యారెడ్డి నిలిచారని,ఇది తెలంగాణ విశ్వవిద్యాలయాల్లో బయోటెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ సాధించిన మరో విశిష్ట ఘనత అని తెలిపారు. బయోటెక్నాలజీ విభాగం అధ్యాపకులు,విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సంధ్యారెడ్డికి అభినందనలు తెలియజేస్తూ,ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## దళితవాడ సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**వెల్లంకిలో నిరుపయోగంగా ఉన్న దళిత స్మశాన వాటికను ఉపయోగంలోకి తేవాలి**

**వ్యకాస జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య**

**వెల్లంకి గ్రామంలో దళితవాడల సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వే**





**తొలి అక్షరం/రామన్నపేట జూలై 11:** వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలోని దళితవాడల్లో ప్రజల సమస్యలపై స్థానిక నాయకులతో కలసి సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ, దళితవాడల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ఉద్యమిస్తామని తెలిపారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న స్మశాన వాటికను వెంటనే అభివృద్ధి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కాలనీలో వాటర్ ట్యాంక్‌కు నీటి కనెక్షన్ ఏర్పాటు చేసి, దళిత కాలనీ ప్రజలకు తాగు నీటిని క్రమం తప్పకుండా అందించాలని కోరారు. సర్వే సందర్భంగా కాలనీ ప్రజలు తమ సమస్యలను సర్వే బృందం దృష్టికి తీసుకువచ్చారు. దళిత కాలనీలో ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మోరీలు లేకపోవడం, అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు కాకపోవడం, ఇంటి స్థలాల సమస్య, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో జాప్యం వంటి అనేక సమస్యలను వివరించారు. ప్రజల నుంచి సేకరించిన సమస్యలను సంబంధిత అధికారులకు అందజేసి,వాటి పరిష్కారం కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం కొనసాగిస్తామని జల్లెల పెంటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్,మాజీ సర్పంచ్ కూరెళ్ళ నర్సింహా చారి,శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్,మాజీ ఎంపిటిసి లు బర్ల బాబురావు, ఎర్రోళ్ళ లక్ష్మమ్మనర్సింహా, సింగిల్ విండో డైరెక్టర్ పాశం రాంరెడ్డి, నాయకులు చెన్ను స్వామి,ఆవనగంటి వెంకటేష్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.

**- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి.**







**తొలి అక్షరం/నెక్కొండ జూలై 11:** వరంగల్ జిల్లా నెక్కొండ గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సంఘం (వివో) భవనానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామైక్య సంఘం మహిళలు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ, "మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనేదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు స్వయం సమృద్ధి సాధించి కుటుంబాలకు అండగా నిలవాలని ,మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి, ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందనీ అన్నారు. మహిళలు లక్షాధికారులు, కోటీశ్వరులుగా ఎదగాలన్న సంకల్పంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని,మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో భాగంగానే నెక్కొండ వివో భవనం నిర్మాణం చేపట్టామని, ఈ భవనం మహిళల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలకు కేంద్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళల అభివృద్ధి ద్వారానే కుటుంబం, గ్రామం, సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, ప్రజా పాలనలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఉపసర్పంచ్ సింగం శ్రావణి, సోసైటీ చైర్మన్లు చల్లా శ్రీపాల్ రెడ్డి, మాదటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్, ఎంపీడీఓ యాసం లావణ్య, పంచాయతీ సెక్రటరీ సదానందం, ఏపీఎం కిరణ్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, సిసి ఏకాంబరం, మహిళా సంఘాల అధ్యక్షురాలు కొత్తకొండ సరళ, మాలోత్ వినోద, జీజుల సునీత, ఏం రాధిక, వివో ఏలు పెండ్యాల శ్రీలేఖ, ఈదునూరి వెంకటరమణ, కొంకాల సతీష్ , మూసిన అరుణ,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, రామాలయం కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు,సోసైటీ డైరెక్టర్ కొల్లి సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరాబోయిన రమేష్, వార్డ్ సభ్యులు రామరాపు శిరీష, కక్కెర్ల విజయ, యాట శ్రావణి, మౌటం మౌనిక, మెరుగు విజయ్, చల్లా విష్ణు, బానోత్ రవి, మహ్మద్ అమీర్, ముద్రబోయిన శ్రీకాంత్, దేవానబోయిన విజేందర్, కందిక ఉమా, చొప్పరి జ్యోతి, డిసిసి సభ్యులు నేతుల సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, చల్లారగోతం రెడ్డి కొత్తకొండ గణేష్ చల్లా పాపిరెడ్డి, ప్రభాకర్ రావు, వీరస్వామి, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా చిరుమర్తి




**తొలి అక్షరం/రామన్నపేట జూలై 11:** రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా భర్త, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దుల రమేష్‌పై రామన్నపేట ఎస్సై సతీష్ అనుచితంగా ప్రవర్తించారని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. రామన్నపేట మండలంలో చేనేత సంఘ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించేందుకు వెళ్లిన బద్దుల రమేష్‌తో ఎస్సై సతీష్ నోటికి వచ్చినట్లు దుర్భాషలాడడంతో పాటు భౌతికంగా దాడికి పాల్పడినట్లు ఆరోపించారు. ఇటువంటి చర్యలు అత్యంత దురదృష్టకరమైనవని, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఈరోజు రామన్నపేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సీఐను కలిసి, సంబంధిత ఎస్సైపై తక్షణమే చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన రాజకీయ ఒత్తిళ్లు, అధికార పార్టీ నాయకుల ప్రేరేపణతో జరిగి ఉండొచ్చనే అనుమానాన్ని కూడా ఆయన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సై సతీష్ బేషరతుగా క్షమాపణ చెప్పడంతో పాటు, సంబంధిత అధికారులు ఆయనపై తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేట పోలీస్ స్టేషన్‌ను ముట్టడించి ప్రజాస్వామ్యబద్ధంగా భారీ స్థాయిలో ఆందోళన చేపడతామని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హెచ్చరించారు. అనంతరం గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దుల రమేష్‌ను మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పోష బోయిన. మల్లేశం రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు బొక్క. మాధవరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు కంభంపాటి శ్రీనివాసులు గౌడ్‌గర్దాసు విక్రమ్ కూనూరు సాయికుమార్ గౌడ్ గొలుసుల. సత్తయ్య యాదవ్‌పులి పలుపుల. సునీత వీరస్వామి మాజీ ఎంపీటీసీలు దోమల సతీష్ పున్న వెంకటేశం ఎండి ఆమీర్ జిల్లా నాయకులు ఎస్కే చాంద్ అంతటి రమేష్ మందడి సాగర్ రెడ్డి పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు బత్తుల వెంకన్న కోనూరు ముత్తయ్య చొప్పరి నరసింహ ఆవుల నరేందర్ నల్ల స్వామి మాంటి లింగస్వామి జంగిలి నరసింహ జెట్టి శివప్రసాద్ జాల అమరేందర్ రెడ్డి ఆవుల శ్రీధర్ వంగాల యాదయ్య గంగుల రాఘవరెడ్డి బొల్లం సతీష్ నక్క నరేందర్ బుర్ర శ్రీశైలం గుండు రమేష్ బొడ్డుపల్లి రాజు నల్ల. సైదులు చిన్న పాక రమేష్ మేకల రాములు అంతటి మల్లేశం ఎండి మోసబ్ శివరాత్రి కుమార్ చెరుకు ఉపేందర్ బాసాని రాజు ఎండి ఆరిఫ్ బీరం రాజిరెడ్డి రెమడాల వెంకన్న మాంద్ర పూర్ణేష్ వంగాల సాయికుమార్ ముక్కామల భూపాల్ మల్లయ్య వెంకన్న శంకర్ రామలింగం లింగస్వామి పాల్గొన్నారు



# 5000 కోట్లతో ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్,ప్రముఖ న్యాయవాది గుడిమళ్ళ రవికుమార్



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమకారులకు 5000 కోట్లతో ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి గుడిమళ్ళ రవికుమార్ రాష్ట్ర చైర్మన్,ప్రముఖ న్యాయవాది ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.కాకతీయ కాలనీలో గుడిమళ్ళ రవికుమార్ నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్,ప్రముఖ న్యాయవాది గుడిమళ్ళ రవికుమార్ మాట్లాడుతూ...ఉద్యమకారుల గుర్తింపు లోపంతెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన,జైలు పాలైన,పోలీస్ కేసులు ఎదుర్కొన్న,బైండోవర్ అయిన,గాయపడిన,క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమకారుల వివరాలను నాటి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించకపోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ఆవిర్భావం (జూన్ 2, 2014) తరువాత ఉద్యమకారులు తమ జీవితాలలో మార్పు వస్తుందని ఆశించినా,విరుద్ధంగా నిరాశ ఎదురై అనేక మంది మనోవేదనతో కాలం చెలించారని,అనారోగ్యం పాలయ్యారని తెలిపారు.సంక్షేమ పథకాల కోసం డిమాండ్ చేశారు.ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలం,ప్రతి నెల 25000 పెన్షన్,ఫ్రీ బస్సు పాస్,ఆరోగ్య భీమా,ట్రిపుల్ బెడ్ రూమ్ ఇల్లు,విద్యా,ఉద్యోగాలలో 10% రిజర్వేషన్అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రత్యేక కార్పొరేషన్ అవసరంఉద్యమకారుల సంక్షేమ స్కీమ్ మాత్రమే కాకుండా శాశ్వత ప్రాతిపదికన 5000 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఉద్యమకారుల సంక్షేమ నిధి రూపకల్పన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.గణాంకాలు,సూచనలుగడిచిన 12 సంవత్సరాలలో సుమారు 1200 మంది ఉద్యమకారులు ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో కాలం చెలించారని,వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం తోపాటు ఒకరికి పెన్షన్ మంజూరు చేయాలని సూచించారు.ఇతర రాష్ట్రాలలో 2000లో ఏర్పడిన జార్ఖండ్,ఉతర్కండ్,ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఉద్యమకారులకు పెన్షన్,ఆరోగ్య కార్డు,గ్రూప్-డి ఉద్యోగాలలో 510% రిజర్వేషన్ కల్పించారని,తెలంగాణలో మాత్రం ఉద్యమకారులను విస్మరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.స్వాతంత్ర్య పోరాటం పోలికనాడు భారత స్వతంత్ర పోరాటం లో 30 కోట్ల భారత ప్రజలు స్వతంత్ర పోరాటం లో పాల్గొన్నారు కానీ భారత ప్రభుత్వం నాడు క్రియాశీలకంగా స్వతంత్ర ఉద్యమం లో పాలుపంచుకున్న వారిని మాత్రమే స్వతంత్ర సమరా యోధులుగా గుర్థించి వారికీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్టే నేడు తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమకారుల కు సామజిక భద్రత,ఆర్థిక ప్రోత్సాహం అందించాలని అన్నారు.ఈ నెల 17న ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఉద్యమకారుల సంక్షేమం,గుర్తింపు ప్రక్రియపై సలహాలు,సూచనలు కలిగిన వినతి పత్రాన్ని కేకే కమిటీకి అందజేస్తామని గుడిమళ్ళ రవికుమార్ తెలిపారు.ఈ సమావేశంలో అడ్ హాక్ కమిటీ సభ్యులు వొడపెల్లి శ్యామ్‌కృష్ణ,బొలిశెట్టి అశోక్,చాంద్ పాషా,మనోహర్ రావు,యం.డి. ఖదీర్,దాసరి జనార్దన్,టీన్ స్వామి,చెన్నూరి నటరాజ్,మొలంగూరి నెల్సన్,ముగుసలా దేవేందర్ రెడ్డి,మీర్జా అంజాద్,సువర్ణ లతా,గోపనబోయిన రాజు,ఐమాడిశెట్టి రాజు,యేడునురి రాజమౌళి,జక్కుల స్వామి,యాదవ్,షైక్ దస్తగిరి,మాస్క్ కరుణాకర్ కేడల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే వాటర్ లీకేజీలను గుంతల రోడ్ల మరమ్మతులను తక్షణమే చేపట్టాలి

**• స్థానిక సమస్యలు పరిష్కరించాలి: బోట్ల చక్రపాణి డిమాండ్**





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిది:** పెద్దమ్మ గడ్డ నుండి కాకతీయ యూనివర్సిటీ వైపు వెళ్లే రహదారి గుంతలమయమైందని నల్ల కనెక్షన్ రోడ్డు మీద ఉన్న మురికి వాటర్ అంతా శింకై ప్రజలకు ఇబ్బంది అవుతుందని తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్లచక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నార్త్ మండల కమిటీ ఆధ్వర్యంలో యాదవ్ నగర్ ప్రాంతంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ...నాలుగో డివిజన్ లో స్థానిక సమస్యలు పేరుకపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్లు డ్రైనేజీ సరిపడా వాటర్ రావడం లేదని పారిశుధ్యం రెగ్యులర్గా చేయడం లేదని ఆయన అన్నారు.యాదవ్ నగర్ మెయిన్ రోడ్ లో నల్ల కనెక్షన్ లీకై వాటర్ రోడ్లమీదకి వస్తున్నాయని వాటిని మరమ్మతులు చేయాలని ఆయన అన్నారు.మెయిన్ రోడ్డు గుంతలమయం కావడం మూలంగా ఆక్సిడెంట్లై ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు.తక్షణమే వాటర్ లీకేజీలను గుంతల రోడ్ల మరమ్మతులను తక్షణమే చేపట్టాలని వారి డిమాండ్ చేశారు.లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో ప్రజలందరిని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నార్త్ మండల కమిటీ సభ్యులు మంద మల్లేశం,మంద రాజు తదితరు పాల్గొన్నారు

# మహిళల అభివృద్ధే కుటుంబ అభివృద్ధి మహిళా సాధికారతే సమాజ ప్రగతికి బాట: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ జూలై 11:** వరంగల్ జిల్లానెక్కొండ మండలం మాడిపల్లి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో మహిళా సంఘం (వివో ) భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఈ సందర్భంగా గ్రామ మహిళలు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మహిళా సంఘాలకు శాశ్వత వసతులు కల్పించి, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి మరో ముందడుగు

### జీపీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి







**తొలి అక్షరం/నెక్కొండ జూలై 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తోపనపల్లి గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామపంచాయతీ (జీపీ) భవనానికి గౌరవ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలంటే గ్రామపంచాయతీ వ్యవస్థ మరింత బలోపేతం కావాలని, అందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.నూతన జీపీ భవనం నిర్మాణంతో గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, పారదర్శకంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రతి పనికి తాము అండగా ఉంటామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 11:** వరంగల్ నెక్కొండ మండల పరిధిలోని పత్తిపాక గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన అంగన్‌వాడీ భవనానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, చిన్నారుల సమగ్ర అభివృద్ధికి, గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నపిల్లలకు మెరుగైన సేవలు అందించేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ మౌలిక వసతులను బలోపేతం చేయడం, ప్రతి గ్రామానికి అవసరమైన సదుపాయాలను కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా చేపడుతూ, విద్య, వైద్యం, మహిళా సాధికారత, తాగునీరు, రహదారులు వంటి అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# “హెల్మెట్ ఉంటేనే ఇంటికి క్షేమం... ప్రాణ రక్షణే ప్రతి కుటుంబానికి నిజమైన భరోసా“



### నెల్లికుదురులో హెల్మెట్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్ పిలుపు

### గంజాయి నిర్మూలనకు ప్రజల సహకారం అవసరం “హెల్మెట్ ధరించడం మన బాధ్యత“ అంటూ సంతకం చేసిన ప్రశాంత్ దర్శనం




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూలై 11:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలోని పార్వతమ్మ గూడెం ఎంకేఆర్ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన హెల్మెట్ పంపిణీ కార్యక్రమం రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం నింపింది. మహబూబాబాద్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదవ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ, “హెల్మెట్ ధరించడం చట్టాన్ని పాటించడం మాత్రమే కాదు... ఒక కుటుంబ భవిష్యత్తును కాపాడే బాధ్యత. ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం విషాదాన్ని మిగిల్చే అవకాశం ఉంది. అందుకే ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి“ అని సూచించారు.అలాగే జిల్లాలో గంజాయి నిర్మూలనను ప్రజా ఉద్యమంగా మార్చాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలు పోలీసు శాఖతో కలిసి పనిచేస్తేనే సమాజాన్ని మత్తు పదార్థాల బారినుంచి కాపాడగలమన్నారు.కార్యక్రమంలో భాగంగా హెల్మెట్లను పంపిణీ చేసి, “హెల్మెట్ ధరించడం మన బాధ్యత“ అనే అవగాహన కార్యక్రమంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రశాంత్ దర్శనం మాట్లాడుతూ, “ప్రాణం ఉంటేనే కుటుంబానికి ఆనందం ఉంటుంది. హెల్మెట్ ధరించడం అనేది వ్యక్తిగత అలవాటు కాదు... ఇంట్లో ఎదురుచూస్తున్న వారి భద్రతకు ఇచ్చే హామీ. ఈ కార్యక్రమంలో భాగస్వామి కావడం ఎంతో సంతోషంగా ఉంది. ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించి ఇతరులకు కూడా అవగాహన కల్పించాలి“ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత, ద్విచక్ర వాహనదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రహదారి భద్రతతో పాటు గంజాయి నిర్మూలనపై సమాజంలో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విశేష స్పందన పొందింది.

# 8వ డివిజన్ పరిధిలోని మొత్తం 9 బూత్‌లను సందర్శించిన టిపిసిసి జనరల్ సెక్రటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ జిల్లా 105 వరంగల్ పశ్చిమ నియోజకవర్గం,8వ డివిజన్ పరిధిలోని మొత్తం 9 బూత్ లను డివిజన్ అధ్యక్షుడు మనోహర్ తో కలిసి టి పి సి సి జనరల్ సెక్రటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సందర్శించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితాలో కొత్త పేర్ల నమోదు,పేర్ల తొలగింపు,వివరాల సవరణ మరియు కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించిన ఎస్ ఐ ఆర్ ఫారమ్స్ నింపుదల ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రతి బూత్ వద్ద బి ఎల్ ఓ మరియు బి ఎల్ ఎ లతో సమీక్షా సమావేశం నిర్వహించిన బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఫారమ్స్ ఎలాంటి తప్పులు లేకుండా సక్రమంగా నింపాలని కార్యకర్తలకు సూచించారు.అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఉందని,ఈ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ అధ్యక్షులు టి.మనోహర్ తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు,బూత్ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి




**తొలి అక్షరం/రామన్నపేట జులై 11:** పిర్యాది అయిన కుంకుడుపాముల గ్రామానికి చెందినా గొలుసుల శైలజ భర్త అయిన గొలుసుల వెంకన్న, వయస్సు 38 సంవత్సరాలు, వృతి వ్యవసాయం అనే అతనికి తన గ్రామా శివారులో వ్యవసాయ భూమి కలదు. ఇట్టి భూమిలో బోరు మోటారు వేసుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. తేది 11.07.2026 రోజు ఉదయం 06.00 గంటల సమయం లో బోరు మోటారు దగ్గర ఉడి పోయిన పైపును పెట్టుతుండగా ప్రమాదవ శాత్తు మోటర్ కు ఉన్న కరెంటు వైరు తగలడం తో కరెంటు షాక్ తగలి అరచి కిందపడి పోయి చని పోయినాడు అని పిర్యాదు రాగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రామన్నపేట ఎస్సై జి సతీష్ పత్రికా ప్రకటనలో తెలిపినారు.

# గ్రామాలలో టిడిపి పార్టీకి ఆదరణ ఉంది

**- ఎండి ఫజల్ బేగ్ టిడిపి మండల అధ్యక్షులు రామన్నపేట**



**తొలి అక్షరం/రామన్నపేట జులై 11:** రామన్నపేట మండల వ్యాప్తంగా టిడిపి పార్టీకి ఆదరణ ఉంది అని సిరిపురం గ్రామంలో జరిగిన చేనేత సహకార సంఘం ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా టిడిపి మద్దతుదారుడు గెలుపొందడం శుభపరిణామం రాబోయే రోజుల్లో మండల వ్యాప్తంగా టిడిపి బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

# రామన్నపేటలో ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట జులై 11:** రామన్నపేట మండల కేంద్రంలో బిజెపైయం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి అక్కేనపల్లి సైదులు ఆధ్వర్యంలో తెలంగాణ బిజెపి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలో కేక్ కటింగ్ రామన్నపేట మండల ఏరియా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ వంటి కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటీ మొగులయ్య రామన్నపేట మండల ఇంచార్జీ కోరవి శంకర్ .బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి.బిజెపి సినియర్ నాయకులు ఏల్లా సంజీవ రెడ్డి. వనం అంజయ్య సింగం లింగ స్వామి గారు.బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ శివ కూమార్.బట్టె రమేష్. మండల కార్యదర్శి బాత్క నరేష్.శానకోండ మల్లిఖార్జున్.బిజెపి సిరిపురం ఉప్ప సర్పంచ్ ముదుదుడ్ల రమేష్.బిజెపి వార్డు నెంబర్లు పిండి మల్లేష్.హరిబాబు.బిజెపి యువ నాయకులు కారంపూడి సాయి. ఏలే వెంకట నర్సయ్య.గంజి సత్యం. పండుగ నరసింహ.సంగిశెట్టీ నరేష్.సంగిశెట్టి వేణు గోపాల్. సత్యనారాయణ.బోడిగే వినోద్.దావనూరి అజయ్.సల్ల కార్తిక్.చేరుక గణేష్.ఎర్రబోయిన వేంకన్న.మేడబోయిన కృష్ణ.బోడిగే సురేష్.బైరు వేంకన్న.తదితరులు పాల్గోనడం జరిగింది..



# మౌనమైన మధుర గానం.. సంగీత జగత్తును శోకసంద్రంలో ముంచిన ఎస్. జానకి

**గాయని ఎస్. జానకి మరణం తెలుగు సంగీతానికి తీరని లోటు.. ఆమె అమర గీతాలను జ్ఞాపకం చేసుకున్న గాయకుడు ముతోజు రాజు**

**"ఆమె స్వరం ఎప్పటికీ అమరం.. ఆమె పాటలు తరతరాలకు స్ఫూర్తి" గాయని కృష్ణవేణి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూలై 11:** భారతీయ సినీ సంగీత ప్రపంచానికి అపార సేవలు అందించిన లెజెండరీ నేపథ్య గాయని ఎస్. జానకి కన్నుమూయడం సంగీతాభిమానులను తీవ్ర విషాదంలో ముంచింది. గుండెపోటుకు గురైన ఆమె మైసూరులో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆమె మరణవార్తతో సినీ, సంగీత రంగాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఈ సందర్భంగా గాయకుడు ముతోజు రాజు మాట్లాడుతూ, "ఎస్. జానకి గాత్రం అంటే ఒక భావప్రపంచం. ఆమె పాడిన ప్రతి పాట మన హృదయాలను తాకేది. 'సిరిమల్లె పువ్వా', 'సిందూరపువ్వా', 'మౌనమేలనోయి' వంటి ఎన్నో మధుర గీతాలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తాయి. ఆమె స్వరం ఆగిపోయినా, ఆ పాటలు ఎప్పటికీ మనతోనే ఉంటాయి. ఆమె లేని లోటు తెలుగు సంగీత ప్రపంచం ఎన్నటికీ తీర్చుకోలేనిది" అని గుర్తు చేసుకున్నారు గాయని కృష్ణవేణి మాట్లాడుతూ, "ఎస్. జానకి పాట పాడితే అది కేవలం గానం కాదు, ఒక అనుభూతి. ఆమె గాత్రంలోని మాధుర్యం, భావ వ్యక్తీకరణ, ఉచ్చారణ ప్రతి గాయకుడికి ఒక పాఠశాల. ఆమె పాడిన పాటలు తరతరాల సంగీతాభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి. అలాంటి మహాగాన కోకిలను కోల్పోవడం భారతీయ సంగీత ప్రపంచానికి తీరని విషాదం" అని అన్నారు.




# 2026... గోశిక కుటుంబానికి విజయాల సంవత్సరం

**• ప్రజా సేవకు లభించిన ద్విగుణీకృత గౌరవం**

**తొలి అక్షరం/చౌటుప్పల్:జులై 11:** చౌటుప్పల్ పట్టణ ప్రజా జీవితంలో 2026 సంవత్సరం గోశిక కుటుంబానికి చిరస్మరణీయమైన విజయాల సంవత్సరంగా నిలిచింది. ప్రజల విశ్వాసం, ఆశీర్వాదంతో చౌటుప్పల్ పురపాలక వైస్ చైర్మన్‌గా గోశిక వినయ్ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజా సేవలో ముందంజలో కొనసాగుతున్నారు.అదే సంవత్సరంలో ఆయన సోదరుడు గోశిక శ్రీకాంత్ పద్మశాలి సహకార సంఘ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించి ఉపాధ్యక్ష పదవిని అధిష్ఠించడం గోశిక కుటుంబానికి మరో గర్వకారణంగా నిలిచింది.ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ప్రజాప్రతినిధులు వేర్వేరు బాధ్యతల్లో ప్రజల విశ్వాసాన్ని చూరగొని సేవ చేసే అవకాశం పొందడం చౌటుప్పల్ ప్రాంతానికి ప్రత్యేకతగా నిలిచింది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సేవాభావమే లక్ష్యంగా గోశిక వినయ్, గోశిక శ్రీకాంత్‌లు తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ విజయాలు వ్యక్తిగత గెలుపులు మాత్రమే కాకుండా, ప్రజలు సేవను గుర్తించి ఇచ్చిన గౌరవానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# గొలుసుల వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన చిరుమర్తి



**తొలి అక్షరం/రామన్నపేట జులై 11:**రామన్నపేట మండలం కుంకుడు పాముల గ్రామానికి చెందిన గొలుసుల వెంకన్న శనివారం రోజున కరెంట్ షాట్ తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య. వెంకన్న మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపినారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షులు పోష బోయిన. మల్లేశం రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు బొక్క. మాధవ రెడ్డి గ్రామ సర్పంచ్ గొలుసుల సత్తయ్య యాదవ్ ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ బోగారం సర్పంచ్ కోనూరు సాయికుమార్ గౌడ్ మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశందోమల సతీష్ ఎండి ఆమెర్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# పోస్టర్ ఆవిష్కరణ



**తొలి అక్షరం/రామన్నపేట జులై 11:** తెలంగాణ రాష్ట కుమ్మరి సంఘం రామన్నపేట మండలం శ్రీశ్రీ శ్రీ కనకాల కట్ట మైసమ్మ లోయర్ ట్యాంక్ బండి దగ్గర నిర్వహిస్తున్నటువంటి ఆషాడ మాస తొలి బోనాల జాతర ఈనెల 16వ తారీకు రోజు జరిగినటువంటి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల అధ్యక్షుడు ఊట్కూరు. శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి సైదులు ఉపాధ్యక్షుడు పుస్కూరి నాగరాజురాజకీయ విభాగ అధ్యక్షుడు ఊట్కూరు నరసింహ ఆమంచి వెంకటేశ్వర్లు నరసింహ, స్కైలాబ్, వెన్నెల క్లినిక్ నరసింహ , కృష్ణ భగవంతశీ తదితరులు పాల్గొన్నారు.


# ఎంఈఓని సన్మానించిన టియుటిఎఫ్ నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట జులై 11:** రామన్నపేట మండల నూతన విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన తంగెళ్ళ. సురేందర్ రెడ్డి ని టి యు టి ఎఫ్ రామన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యా వ్యవస్థ బలోపేతం కావడం లో విద్యాశాఖకు, ఎంఈఓ కి టి యు టి ఎఫ్ పక్షాన పూర్తి సహాయసహకారాలు అందిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వల్లమల భాస్కర్, ఉయ్యాల భిక్షమయ్య, పాల్వంచ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా దైద

**తొలి అక్షరం/రామన్నపేట జూలై 11:** సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డు మెంబర్ వంటపాక యేసు రత్నం గుండెపోటుతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన. దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఫరూక్‌నగర్ మండల బేడ బుడగ జంగం సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన సదుల ఆనంద్‌కు ఘన సన్మానం



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 11:** షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూక్‌నగర్ మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన సదుల ఆనంద్ ఇటీవల ఫరూక్‌నగర్ మండల బేడ బుడగ జంగం సంఘం నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడంతో గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు మాట్లాడుతూ సదుల ఆనంద్‌కు లభించిన పదవి గ్రామానికే గౌరవకారణమని అన్నారు. సంఘ అభివృద్ధితో పాటు బేడ బుడగ జంగం సంక్షేమం కోసం ఆయన సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. సన్మానానికి స్పందించిన సదుల ఆనంద్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘ బలోపేతం, సభ్యుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, దయా, శివ, చరణ్, దర్శన్, శ్రీశైలం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘ సేవలకు చిరునామా.. పమ్మి సనాతన చారికి ఘన జన్మదిన వేడుకలు

### 71వ జన్మదినాన్ని పురస్కరించుకుని పూలమాలలు,

### శాలువాలతో సత్కరించిన స్వర్ణకార సంఘ సభ్యులు..

### దీర్ఘాయుష్షుతో మరెన్నో సేవలు అందించాలని ఆకాంక్ష




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూలై 11:** మహబూబాబాద్ మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు పమ్మి సనాతన చారి 71వ జన్మదిన వేడుకలు శనివారం వారి స్వగృహంలో స్వర్ణకార సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు కేక్ కట్ చేయించి, పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పమ్మి సనాతన చారి స్వర్ణకార సంఘ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని పలువురు కొనియాడారు. సమాజానికి మరింత సేవ చేస్తూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్వర్ణకార సంఘ సభ్యులు, పెద్దలు, సన్నిహితులు, అభిమానులు తదితరులు పాల్గొని పమ్మి సనాతన చారిని అభినందించారు.

## లాల్‌పహాడ్-చౌదరిగూడెం డబుల్ రోడ్డుకు రూ.7.50 కోట్ల మంజూరు

### - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన చౌదరిగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 11:** లాల్‌పహాడ్ నుంచి చౌదరిగూడెం వరకు బీటీ డబుల్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.7 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల చౌదరిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధిపై ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక దృష్టి సారించడంతో లాల్‌పహాడ్‌చౌదరిగూడెం డబుల్ రోడ్డుకు రూ.7.50 కోట్ల నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు, వాహనదారులకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానం చేయడంలో ఈ ప్రాజెక్టు కీలకంగా నిలుస్తుందని చెప్పారు. ఈ నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు, ముఖ్యంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మండల కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చంద్రశేఖర్ పేర్కొన్నారు. పనులను త్వరితగతిన ప్రారంభించి, నాణ్యతతో పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం..

### ఉద్యమాలకు సిద్ధం కావాలి

### ఈనెల 13న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన

### 15న సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా

### ఆగస్టు నెలాఖరులో రాష్ట్ర మహాసభలకు శ్రీకారం

### షాద్‌నగర్ మీడియా సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు నేతల వెల్లడి




**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 11:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు షాద్‌నగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షులు జె. రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహారెడ్డి, డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కార్యదర్శి సాయినాథ్ రెడ్డి మాట్లాడారు. **13న కలెక్టరేట్ వద్ద నిరసన..** జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 13న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. అదే రోజు ఉదయం 9 గంటలకు షాద్‌నగర్ మండల పరిషత్ కార్యాలయం నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో బయలుదేరి కలెక్టరేట్‌కు చేరుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి ప్రభుత్వ దృష్టికి జర్నలిస్టుల సమస్యలను తీసుకెళ్తామని తెలిపారు. **15న సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా** జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపిస్తూ ఈ నెల 15న రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. **హెల్త్ కార్డులు అమలు కావడం లేదు** జర్నలిస్టులకు జారీ చేసిన హెల్త్ కార్డులు నిమ్స్ ఆస్పత్రి మినహా ఇతర కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలు కావడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అన్ని గుర్తింపు పొందిన కార్పొరేట్ ఆస్పత్రుల్లో హెల్త్ కార్డులు అమలు చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు, జర్నలిస్టులందరికీ నూతన హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. **ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ ఇప్పటికీ తుది నిర్ణయం తీసుకోకపోవడంతో ప్రక్రియ ముందుకు సాగడం లేదని విమర్శించారు. జర్నలిస్టులకు ఆశలు చూపి, తర్వాత ఆ ఆశలపై నీళ్లు చల్లే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. వెంటనే ఇళ్ల స్థలాల కేటాయింపుపై స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని కోరారు. **అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి** అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ఆలస్యం అవుతోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డులు లేక బస్ పాస్‌లు పొందడంలో జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. **పెన్షన్, ఫీజు రాయితీపై డిమాండ్** జర్నలిస్టులకు నెలకు రూ.10 వేల పెన్షన్ మంజూరు చేయాలని, అలాగే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. **ఆగస్టు నెలాఖరులో రాష్ట్ర మహాసభలు** టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఆగస్టు నెలాఖరులో రాష్ట్ర మహాసభలను ఘనంగా నిర్వహించనున్నట్లు నాయకులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఐక్యంగా ఉద్యమాల్లో పాల్గొని హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాల్గొన్న నాయకులు ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షులు జె. రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కార్యదర్శి సాయినాథ్ రెడ్డి, సభ్యులు రాకేష్, కృష్ణ, మహేష్, శివకుమార్, మల్లేష్, రాజు, శేఖర్, వారణాసి జగన్, దిర్శనం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చించోడు గ్రామంలో ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

### ప్రజల్లో కుటుంబ నియంత్రణ, ఆరోగ్యంపై అవగాహన కల్పించిన వైద్య సిబ్బంది






**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 11:** రంగారెడ్డి జిల్లా చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ స్రవంతి ఆదేశాల మేరకు హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీని ఎంఎల్‌హెచ్‌పీ వైద్యాధికారి డాక్టర్ ముస్తకిన్ అహ్మద్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ సందర్భంగా "ఆరోగ్యంగా జీవించు ఆదాయాన్ని పెంచు", "కాన్పుల మధ్య దూరం తల్లి బిడ్డలకు శ్రేయస్కరం", "చిన్న కుటుంబం చింతలేని కుటుంబం", "అధిక జనాభా అభివృద్ధికి ఆటంకం", "జనాభా పెరుగుతుంది వనరులు తరుగుతున్నాయి" వంటి నినాదాలతో గ్రామంలో అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ చౌరస్తాలో హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 11న నిర్వహిస్తారని తెలిపారు. వేగంగా పెరుగుతున్న జనాభా వల్ల ఏర్పడే సామాజిక, ఆర్థిక, ఆరోగ్య, పర్యావరణ సమస్యలపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశమని వివరించారు. కుటుంబ నియంత్రణ సేవలను ప్రోత్సహించడం, తల్లి-శిశు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మహిళా సాధికారత, బాలికల విద్య, లింగ సమానత్వంపై అవగాహన పెంపొందించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మాతృ, శిశు మరణాల తగ్గుదలకు, వనరుల సమర్థ వినియోగానికి, స్థిరమైన అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. డాక్టర్ ముస్తకిన్ అహ్మద్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ దినేష్, డాక్టర్ సంధ్య, డాక్టర్ ప్రవీణ, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ శ్రీరామ్, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలాలు ఇచ్చారు... అభివృద్ధి మరిచారు: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### హెచ్‌ఎండీఏ నుంచి రూ.100 కోట్లకు పైగా నిధులు త్వరలో అభివృద్ధి పనులకు శ్రీకారం





**తొలి అక్షరం/షాద్‌నగర్, జులై 11:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త మండలాలను ఏర్పాటు చేసినప్పటికీ, వాటికి అవసరమైన మౌలిక వసతులు, ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శించారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త మండలాలను ఏర్పాటు చేసినప్పటికీ, అక్కడ అధికారులు, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ భవనాల నిర్మాణం చేపట్టకపోవడం గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయని పేర్కొన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గం హెచ్‌ఎండీఏ పరిధిలో ఉండటంతో ఇక్కడి నుంచి వచ్చే ఆదాయం హెచ్‌ఎండీఏకు వెళ్తోందని, ముఖ్యమంత్రి సహకారంతో ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి కోసం హెచ్‌ఎండీఏ నుంచి రూ.100 కోట్లకు పైగా నిధులను సమీకరించినట్లు వెల్లడించారు. మండల కేంద్రాలకు గ్రామాల అనుసంధానాన్ని మెరుగుపరిచేందుకు డబుల్ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. నందిగామనర్సప్పగూడ డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.7.30 కోట్లు, చౌదరిగూడలాల్‌పహాడ్ డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.7.50 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. అలాగే నందిగామ తహసీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి రూ.2.20 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. ఈ అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. సమావేశంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్, కుమార్ గౌడ్, నాయకులు చలివేంద్రంపల్లి రాజు, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మురుగన్ నేపథ్యంలో చిత్రాలు

## తెలుగు, తమిళంలో కార్తికేయుడి నేపథ్యంలో సినిమాలు







దక్షిణాది సినీ పరిశ్రమలో దైవిక, పురాణ గాథల నేపథ్యానికి నయా క్రేజ్ మొదలైంది. ఒకప్పుడు పౌరాణిక కథలకు కేరాఫ్ అడ్రస్‌గా కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలు మళ్లీ అదే బాట పట్టినట్లు తెలుస్తున్నాయి. ప్రస్తుతం తమిళ, తెలుగు సినీ రంగాలలో లార్డ్ మురుగన్ (సుబ్రమణ్య స్వామి) కాన్సెప్ట్ ఒకవైపు భారీ ట్రెండ్‌గా మారుతోంది. టాలీవుడ్, కోలీవుడ్ ప్రముఖ దర్శకులు, అగ్ర హీరోలు మురుగన్ బ్యాక్‌డ్రాప్‌లో ప్రతిష్టాత్మక చిత్రాలను ప్రకటించడం సోషల్ మీడియా వ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ ట్రెండ్‌ను మొదటిగా కోలీవుడ్ హీరో శివకార్తికేయన్ ప్రారంభించాడు అని చెప్పవచ్చు. శివకార్తికేయన్ పుట్టినరోజు పురస్కరించుకుని విడుదలైన ఒక గ్లింప్స్ ఇటీవలే అందరి దృష్టిని ఆకర్షించింది. శివకార్తికేయన్ ప్రధాన పాత్రలో లోకనాయకుడు కమల్ హాసన్ భారీ నిర్మాణంలో, శివకుమార్ మురుగేశన్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ’సేయోన్’ అనే చిత్రం ఈ మురుగన్ సెంటిమెంట్‌కు పునాది వేసింది. తమిళ ప్రాచీన సంస్కృతి, సాహిత్యంలో కార్తికేయుడిని ’సేయోన్’ అని పిలుస్తారు. ఈ చిత్ర గ్లింప్స్‌లో శివకార్తికేయన్ విరుమాండి స్వామి పూనకం వచ్చినట్లుగా, అత్యంత ఊరమాస్ లుక్‌లో పల్లెటూరి జాతర నేపథ్యంలో కనిపించి అభిమానులను అలరించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ యాక్షన్ డ్రామాను అక్టోబర్ లో గ్రాండ్‌గా విడుదల చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ మరియు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఒక భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ అనౌన్స్ అయింది. ఈ చిత్రానికి ’గాడ్ ఆఫ్ వార్’ అనే టైటిల్ విస్తృతంగా ప్రచారంలో ఉంది. దీంతో ఈ ప్రాజెక్ట్ కూడా మురుగన్ జీవితంపై రాబోతుండడంతో టాలీవుడ్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు ఈ సినిమా ప్రకటన సమయంలో నిర్మాత నాగవంశీ సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్ తీవ్ర వివాదానికి దారితీసింది. మురుగన్ స్వామి ‘ఉత్తరాదిన జన్మించాడు.. దక్షిణాదిన పూజించబడుతున్నాడు‘ అంటూ ఆయన పేర్కొన్న వ్యాఖ్యలపై తమిళనాడులో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. తమిళులు తమ ప్రాచీన దేవుడైన ’తమిళ్ కడవుల్’ (తమిళ దేవుడు) మురుగన్‌ను ఉత్తరాది మూలాలతో ముడిపెట్టడంపై తీవ్రంగా మండిపడ్డారు. ఎన్టీఆర్ సినిమాపై ఈ రకమైన రాజకీయ, ప్రాంతీయ దుమారం రేగుతున్న తరుణంలోనే, ధనుష్ మరియు వెట్రిమారన్ కాంబినేషన్‌లో ’తమిళ్ మురుగన్’ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్‌లో ధనుష్ ఒక భారీ ఏనుగుపై గంభీరంగా కూర్చొని, చేతిలో మురుగన్ స్వామి యొక్క శక్తివంతమైన ఆయుధం ’వేల్’ (ఈటె) పట్టుకుని, ఒక భారీ సైన్యం ముందు తమిళ ప్రజలకు, ఆ నేలకూ రక్షకుడిగా కనిపించారు. అయితే ఒకప్పుడు భక్తిరస చిత్రాలుగా వచ్చిన దేవుళ్ల కథలు, ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీలో భారీ బడ్జెట్ యాక్షన్ డ్రామాలుగా, అలాగే ప్రాంతీయ అస్తిత్వానికి ప్రతీకలుగా మారుతున్నాయి.

# అఖిల్‌కు హిట్ ఇమ్మని శ్రీవారిని కోరుకున్నా

## లెనిన్ సక్సెస్ మీట్‌లో నాగార్జున




తిరుమల శ్రీవారి దర్శనానికి ఎప్పుడెళ్లినా తాను ఏం కోరుకోనని.. కానీ, ఇటీవల వెళ్లినప్పుడు మాత్రం అఖిల్‌కు మంచి హిట్ ఇవ్వమని కోరుకున్నట్లు నాగార్జున తెలిపారు. అఖిల్ హీరోగా మురళీ కిషోర్ అబ్బూరి తెరకెక్కించిన ’లెనిన్’ తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నాగార్జున మాట్లాడుతూ.. అఖిల్‌కు విజయాన్ని ఇవ్వాలనే ఏకైక లక్ష్యంతో టీమ్ అంతా కలిసి కట్టుగా వర్క్ చేసిందన్నారు. సినిమాకు అడగ్గానే వాయిస్ ఓవర్ ఇచ్చిన మా పెద్దబ్బాయ్ తారక్‌కు ధన్యవాదాలు. సరిగ్గా ఏడాది క్రితం ’తండేల్’ సక్సెస్‌మీట్‌కు వచ్చాను. ఇప్పుడు ’లెనిన్’ ఈవెంట్.. నాగచైతన్య, అఖిల్ ఇద్దరూ నాకు రెండు కళ్లు. ’లెనిన్’ దర్శకుడు మురళీ కిషోర్, ఎడిటర్ నవీన్ ఇద్దరూ పనిరాక్షసులు. భాగ్యశ్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. ఈ చిత్రాన్ని అంగీకరించినందుకు ఆ అమ్మాయికి థాంక్స్ చెప్పాలి. సినిమా విడుదలకు ముందు రోజు రాత్రి భాగ్యశ్రీ ఫోన్ చేసి టెన్షన్ పడింది. తాను ఎంతో కష్టపడుతున్నాననీ కానీ, సరైన గుర్తింపు రావట్లేదని బాధపడింది. ’కష్టానికి తగిన ప్రతిఫలం కచ్చితంగా వస్తుందని చెప్పా. అదే నిజమైంది. ఈ సినిమా విజయంలో నాగవంశీ ముఖ్యపాత్ర పోషించారని టీమ్‌కు థాంక్స్ చెప్పారు. ఇక అఖిల్ గురించి మాట్లాడుతూ.. ఏది అనుకున్నా దాన్ని కచ్చితంగా సాధించాలనే తపన చిన్నప్పటి నుంచి ఉంది. ఎంతో ఎనర్జిటిక్‌గా ఉంటాడు. ఇప్పటి వరకూ ప్రతి సినిమాకు వందశాతం న్యాయం చేశాడు. కానీ, హిట్ కొట్టలేకపోయాడు. ’లెనిన్’తో సరైన హిట్ పడింది. ఈ సినిమాకు ముందు ఒక ప్రమాదంలో అఖిల్ చేతికి దెబ్బతగిలింది. చాలా రోజులు చేయి పనిచేయలేదు. మళ్లీ మాములుగా వస్తుందా లేదా అని అందరం టెన్షన్ పడ్డాం. ఆ సమయంలో అఖిల్‌లో చాలా మార్పు వచ్చింది. దేని గురించైనా నిదానంగా ఆలోచించడం నేర్చుకున్నాడు. అదే సమయంలో పెళ్లి అయింది. వాడికంటూ ఓ తోడు వచ్చింది. గుడ్ టైం ప్రారంభమైందనిపించిందని చెప్పారు. అక్కినేని అభిమానులకు నాగార్జున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## భాగ్యశ్రీ ..భావోద్వేగం

’లెనిన్’లో అఖిల్‌కు జోడీగా భారతి పాత్రలో నటించి ఆకట్టుకున్నారు నటి భాగ్యశ్రీ బోర్సే. ఈ సినిమా కోసం టీమ్ ఎంతో కష్టపడిందని ఆమె తెలిపారు. తాజాగా ఈ చిత్రం సక్సెస్‌మీట్‌లో భాగ్యశ్రీ మాట్లాడుతూ.. తన అభిమానులు తనను నిరంతరం ప్రోత్సహిస్తూనే ఉన్నారని ఈ చిత్రబృందంతో పాటు వాళ్లందరి వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. హైదరాబాద్ తనకు కర్మభూమి అని చెప్పారు.

## ఓ సుకుమారి ట్రైలర్ విడుదల

’మసూద’, ’పరేషాన్’ చిత్రాలతో వైవిధ్యమైన నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న తిరువీర్, టాలెంటెడ్ బ్యూటీ ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ ’ఓ సుకుమారి’. భరత్ దర్శన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫీల్ గుడ్ మ్యూజికల్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అధికారిక ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఒక అందమైన గ్రామీణ నేపథ్యంలో సాగే స్వచ్ఛమైన ప్రేమకథ, ఆ తర్వాత వారి జీవితాల్లో వచ్చే మలుపుల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. తిరువీర్ తన మార్క్ సహజ నటనతో ఆకట్టుకోగా, ఐశ్వర్య రాజేష్ మరోసారి నటన ప్రాధాన్యమున్న పాత్రలో మెరిశారు. భరత్ మంచిరాజు అందించిన స్వరాలు, నేపథ్య సంగీతం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. సున్నితమైన భావోద్వేగాలు, చక్కటి వినోదంతో కూడిన ఈ చిత్రం జూలై 17న ప్రేక్షకుల ముందుకు రానుంది.




## షూటింగ్ లో గాయపడ్డ రాశి ఖన్నా

బిజీ కథానాయిక రాశి ఖన్నా షూటింగ్ సెట్‌లో గాయపడ్డారు. ప్రస్తుతం టాలీవుడ్ కంటే తమిళ్, హిందీ ప్రాజెక్టులపైనే ఎక్కువగా ఫోకస్ పెట్టిన ఈ బ్యూటీ.. బాలీవుడ్‌లో అక్షయ్ కుమార్, విద్యా బాలన్ ప్రధాన పాత్రల్లో అనీస్ బజ్మీ తెరకెక్కిస్తున్న ఓ భారీ చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఒక కీలకమైన యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్న సమయంలో రాశి ఖన్నాకు గాయాలయ్యాయి. ఈ విషయాన్ని ఆమె స్వయంగా సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. యాక్షన్ సీన్స్ చేస్తున్నప్పుడు దెబ్బలు తగిలినప్పటికీ, రాశి ఖన్నా ఎక్కడా బ్రేక్ తీసుకోలేదు. తన వల్ల షూటింగ్‌కు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో గాయంతోనే ఆ షెడ్యూల్‌ను పూర్తి చేశారు. ఒక ఫీమేల్ యాక్టర్ై ఉండి కూడా డూప్ లేకుండా క్లిష్టమైన స్టంట్స్ చేయడం, గాయపడినా వెనకడుగు వేయకపోవడంతో ఆమె అంకితభావాన్ని చూసి నెటిజన్లు, అభిమానులు సెల్యూట్ చేస్తున్నారు.ఇక తెలుగు సినిమాల విషయానికి వస్తే.. రాశి ఖన్నా ఇటీవల నటించిన ‘ఉస్తాద్ భగత్ సింగ్‘ భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మ్యాజిక్ చేయలేకపోయింది. కమర్షియల్‌గా ఈ సినిమా నిరాశపరచడంతో పాటు, ఇందులో ఆమె పోషించిన క్యారెక్టర్‌కు కూడా పెద్దగా స్కోప్ లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం ఈమె ఆశలన్నీ బాలీవుడ్ ప్రాజెక్టులపైనే ఉన్నాయి.






## ‘తక్షకుడు’ షూటింగ్ పూర్తి చేసిన ఆనంద్ దేవరకొండ..

ఆనంద్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న ‘తక్షకుడు’ సినిమా షూటింగ్ పూర్తైంది. ఈ విషయాన్ని ఆయన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు. నటుడిగా తనకు అత్యంత సంతృప్తినిచ్చిన చిత్రాల్లో ఇదొకటని చెప్పారు. ‘మిడిల్ క్లాస్ మెలోడీస్’ తర్వాత దర్శకుడు వినోద్ అనంతోజుతో మళ్లీ పని చేయడం ఆనందంగా ఉందన్నారు. కథను, నటుడిని విభిన్నంగా చూసే దర్శకుడు ఆయన అని ప్రశంసించారు. తెలుగు ఫోక్‌లోర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ అంధుడి పాత్రలో కనిపించనున్నారు. గ్రామస్థుల మరణాలకు కారణమైన వారిపై తన పెంపుడు కుక్కతో కలిసి ప్రతీకారం తీర్చుకునే వ్యక్తిగా నటిస్తున్నారు. ఈ పాత్ర తనకు సవాల్‌గా అనిపించిందని, అదే సమయంలో ఎంతో ఆసక్తికరంగా కూడా ఉందని తెలిపారు. లుక్ టెస్ట్ స్కెచ్‌లు, షూటింగ్ సమయంలో తీసిన ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు.సినిమాలో తనతో కలిసి నటించిన ‘బెర్లిన్’ అనే కుక్కతో మంచి అనుబంధం ఏర్పడిందని ఆనంద్ తెలిపారు. దర్శకుడు భావోద్వేగాలకు తగ్గట్టుగా సహజమైన యాక్షన్ చేయించారని వెల్లడించారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిందని, త్వరలో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలయ్యే ‘తక్షకుడు’ ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 24న రామాయణ ట్రైలర్ విడుదల




భారతీయ చిత్ర పరిశ్రమ చరిత్రలోనే భారీ స్థాయిలో తెరకెక్కుతున్న చిత్రం ’రామాయణ’. విడుదలకు ముందే ఈ సినిమాపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఇదీ ఒకటి. ఈ మూవీలో రాముడిగా బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. తాజాగా చిత్రబృందం ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని ప్రకటించింది. జులై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ఇన్‌స్టా వేదికగా వెల్లడించింది. కొన్ని వేల సంవత్సరాలుగా ధర్మం, మర్యాద, ధైర్యం, కరుణ అనే ఆదర్శాలతో ’రామాయణం’ ఎన్నో తరాలకు స్ఫూర్తినిచ్చింది. మన నాగరికతకు అద్దం పట్టే ఈ గొప్ప ఇతిహాసాన్ని ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేయబోతున్నాం అని ఇన్‌స్టాలో చిత్రబృందం పోస్ట్ చేసింది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవితో పాటు పలువురు అగ్ర తారలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తీస్తున్నట్లు నిర్మాత నమిత్ మల్హోత్రా తెలిపారు.